షణ్ముఖ
వెలుగు

ePaper
www.shanmukhavelugu.com

2 శనివారం 29 జూన్ 2024

## పదవీవిరమణ సమయంలో ఊరట

మొదటిపేజీ తరువాయి..

ఆరోపణలు మూటగట్టుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలకు ప్రయోజనం చేకూర్చడం కోసం తీవ్రంగా శ్రమించారు. పింఛన్ల కోసం వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు కూడా మండుటెండలో బ్యాంకుల చుట్టూ తిరిగి ఇబ్బంది పడేలా చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు పోస్టింగ్ విషయంలో కూడా రిటైర్మెంట్ ముందు అమానవీయంగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించగా ఆయన కోర్టుకు వెళ్లి పోస్టింగ్‌కు అనుమతి పొందాల్సి వచ్చింది. ఇలాంటి వివాదాస్పద చర్యల కారణంగా ఎన్నికల ఫలితాల అనంతరం జవహర్‌రెడ్డిని కూటమి ప్రభుత్వం పక్కన పెట్టినా.. ఈ నెలాఖరుకు పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో పోస్టింగ్ ఇచ్చి హుందాగా వ్యవహరించింది. పోస్టింగ్ లేకపోతే అవమానకరంగా పదవీవిరమణ చేయాల్సి వచ్చేది. దీంతో ఆయనను ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా వెనకబడిన వర్గాలు) సంక్షేమశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ప్రస్తుతం ఈ పోస్టులో ఉన్న అనంతరామును అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గురువారం ఇచ్చిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నిరీక్షణలో ఉన్న పూనం మాలకొండయ్యను సాధారణ పరిపాలన శాఖలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమించారు. అక్కడ పనిచేస్తున్న పోలా భాస్కర్‌ను అదనపు బాధ్యతల నుంచి రిలీవ్ కావాలని ఆదేశించారు. పూనం మాలకొండయ్య వైకాపా హయాంలో నాటి సీఎం జగన్‌కు ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఆమె కూడా ఈ నెలాఖరులో రిటైర్ కానున్నారు. ఇటీవల కేంద్ర సర్వీసునుంచి ఏపీ కేడర్‌కు వచ్చిన పీయూష్ కుమార్‌ను సీఎంకు ముఖ్య కార్యదర్శిగా నియమించారు. ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. అక్కడ పనిచేస్తున్న ఎస్ఎస్ రావత్ సెలవులో ఉన్నారు. ఆయన్ను రిలీవ్ చేయాలని ఆదేశించారు.

## నీట్‌పై రచ్చ..

మొదటిపేజీ తరువాయి..

ఉన్నందున, అందులో ప్రస్తావించాలని స్పీకర్ ఓంబిర్లా సూచించారు. లేదా మరో తరహాలో చర్చకు అనుమతిస్తామని చెప్పారు. అయితే విపక్ష సభ్యులు అందుకు నిరాకరించారు. నీట్‌పై చర్చ చేయాల్సిందే నని పట్టుబట్టారు. నినాదలతో గందరగోళ పరిచే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో స్పీకర్ ఓంబిర్లా సభను మధ్యాహ్నం 12గంటలకు వాయిదా వేశారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో 'నీట్ పేపర్ లీక్ వ్యవహారం దుమారం రేపుతోంది. దీనిపై చర్చ జరపాలని విపక్షాలు డిమాండ్ చేయడంతో లోక్‌సభ, రాజ్యసభల్లో శుక్రవారం గందరగోళ వాతావరణం నెలకొంది. ప్రతిపక్షాల ఆందోళనలతో లోక్‌సభ సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు లోక్‌సభ ప్రారంభం కాగానే ఇటీవల మృతిచెందిన పలువురు రాజకీయ ప్రముఖులకు సభ సంతాపం ప్రకటించింది. అనంతరం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని కేంద్రం ప్రవేశపెట్టింది. దీనిపై స్పీకర్ చర్చను ప్రారంభించగా.. ప్రతిపక్షాలు నీట్ అంశాన్ని లేవనెత్తాయి. నీట్ పేపర్ లీక్ అంశంపై విద్యార్థుల కోసం సభలో చర్చించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కోరారు. ఇందుకు సభాపతి ఓం బిర్లా అంగీకరించకపోవడంతో విపక్షాలు ఆందోళనకు దిగాయి. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత సభ తిరిగి ప్రారంభమైనప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదు. అయితే విపక్షాలు నిబంధనలు కాదని డిమాండ్ చేయడం సరికాదని పార్లమెంటరీ వ్యవహారా మంత్రి కిరణ్ రిజు అన్నారు. రాష్ట్రపతి ప్రసంగాన్ని ధన్యావా తీర్మానం అయిపోయాక చర్చకు అవకాశం ఉంటుందని చెప్పారు. అయితే దీనిని విపక్షాలు అంగీకరించలేదు. ప్రతిపక్షాల నిరసన నేపథ్యంలో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు. అటు రాజ్యసభలోనూ ఇదే గందరగోళం కన్పించింది. నీట్ అంశంపై చర్చకు పట్టుబడుతూ విపక్ష సభ్యులు నినాదాలు చేశారు. వారి ఆందోళనల నడుమ కొంతసేపు ఛైర్మన్ సభను నడిపించారు. అయినప్పటికీ వారు తగ్గకపోవడంతో ఛైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్ సభను మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా వేశారు. సభ తిరిగి ప్రారంభమైన తర్వాత కూడా ప్రతిపక్షాల ఆందోళన కొనసాగింది. వారి నిరసనల నడుమే రాష్ట్రపతికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో చర్చను చేపట్టారు. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడుతూ.. నీట్ పేపర్ లీక్ సమస్య.. దేశ యువతకు సంబంధించిన కీలకమైన అంశం. దానిపై సభలో అర్థవంతమైన, గౌరవప్రదమైన చర్చను ప్రధాని మోదీ చేపట్టాలి. విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం, ప్రతిపక్షం కలిసి పనిచేస్తోందనే సందేశాన్ని పార్లమెంట్ ఇవ్వాలని అన్నారు. 18వ లోక్‌సభ సమావేశాలు సోమవారం మొదలయ్యాయి. సోమ,మంగళ వారాలు సభలో కొత్త సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమాలతో ముగిసాయి. బుధవారం స్పీకర్ ఎన్నిక జరిగింది. గురువారం ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు.శుక్రవారం నుంచి సాధారణ సమావేశాలు మొదలయ్యాయి. విపక్షాలు ఏ అంశం లేవనెత్తినా సమగ్ర సమాచారం ఇస్తామని తాము స్పష్టంగా చెప్పినా విపక్షాలు సభా కార్యకలాపాలకు అడ్డుపడటం విచారకరమని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ప్రభుత్వం చర్చకు సిద్ధమని తాము సభ్యులకు మరోసారి హామీ ఇస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం పదేపదే చెప్పినా సభా కార్యకలపాలకు కాంగ్రెస్ సభ్యులు అడ్డుపడుతూ సభను సజావుగా జరగనివ్వకపోవడం సరైంది కాదని, దీన్ని తాను ఖండిస్తున్నానని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. సభా కార్యకలాపాలకు అడ్డుతగలవద్దని ఆయా సభ్యులకు తాను విజ్ఞప్తి చేస్తున్నానని మంత్రి చెప్పారు. కాగా, నీట్ వ్యవహారంలో ప్రభుత్వ తీరును కాంగ్రెస్ ఎంపీ మనీష్ తివారీ తప్పుపట్టారు. నీట్ ప్రశ్నాపత్రం లీకేజ్‌తో లక్షలాది విద్యార్థులు సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విపక్ష ఇండియా కూటమి సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారని, ఇక తాను క్రిమినల్ చట్టాల అమలు నిలిపివేయాలని కోరుతూ నోటీస్ ఇచ్చానని మనీష్ తివారీ పేర్కొన్నారు. అయితే వీటిపై చర్చ జరగకపోవడం విచారకరమని ఆయన అన్నారు. ఇక దేశంలో వరుసగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజ్‌తో యువత భవిష్యత్ నాశనం చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ దీపేందర్ సింగ్ హుడా ఆందోళన వ్యక్తం చేశారు. హరియాణలో అత్యధికంగా పేపర్ లీకేజ్ కేసులు వెలుగుచూశాయని చెప్పారు.నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకయితే కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యతల నుంచి పారిపోయారని ఎద్దేవా చేశారు. తాము ఈ అంశాన్ని ఇవాళ పార్లమెంట్‌లో చర్చకు లేవనెత్తితే మైక్‌ను స్విచాఫ్ చేశారని మండిపడ్డారు. విపక్ష నేత మైక్‌ను నిలిపివేయడంతో విపక్ష ఎంపీలు అసంతృప్తికి లోనై ప్రభుత్వ తీరును తప్పుపట్టారని చెప్పారు.

## నేడు కొండగట్టుకు డిప్యూటి సిఎం పవన్

మొదటిపేజీ తరువాయి..

ఉదయం 11 గంటలకు కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయానికి ఆయన చేరుకోనున్నారు. గంటన్నర పాటు కొండగట్టు పుణ్యక్షేత్రంలో పవన్ గడపనున్నారు. ఆంజనేయస్వామికి పవన్ ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 12.30 గంటలకు కొండగట్టు నుంచి మాదాపూర్‌కు రోడ్డు మార్గంలో తిరిగి రానున్నారు. సాయంత్రం 4.30కు మాదాపూర్ చేరుకోనున్నారు. శనివారం రాత్రికి హైదరాబాద్‌లోనే డిప్యూటీ సీఎం పవన్ బస చేయనున్నారు. పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి దీక్ష వివాదాస్పదంగా మారిన సంగతి తెలిసిందే. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలవడంతో పవన్ కల్యాణ్ జూన్ 26న వారాహి అమ్మవారి దీక్షను తీసుకున్నారు. 11 రోజుల పాటు నిష్టగా ఈ దీక్షను పవన్ కల్యాణ్ పాటించనున్నారు. పసుపు రంగు దుస్తుల్లో ఆధ్యాత్మిక భావం ఉట్టిపడేలా ఉన్న పవన్ కల్యాణ్ ఫొటోలు చూసి ఫ్యాన్స్ పండుగ చేసుకుంటున్నారు. అయితే ఈ దీక్ష దుస్తుల్లో ఉన్న పవన్ కల్యాణ్ చెప్పులు వేసుకుని కనిపించడం చర్చనీయాంశంగా మారింది.

## కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం


మొదటిపేజీ తరువాయి..

వెల్లడించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. శివమొగ్గ జిల్లా భద్రావతి తాలూకాలోని ఈమ్మహట్టి గ్రామానికి చెందిన 17 మంది భక్తులు బెళగావి ప్రాంతం శవదత్తిలోని ఎల్లమ్మ ఆలయానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతులలో పరుశు రామ్(45), భాగ్య(40), నాగేశ్(50), విశాలక్షి(50), సుభద్రా బాయ్(65), పుణ్య(50), మంజుల బాయ్(57), డ్రైవర్ అదర్ష్(23), మానస(24), రూపా(40), మంజుల(50), ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## పోలవరం.. జీవనాడి

మొదటిపేజీ తరువాయి..

రెండూ ప్రధాన ప్రాజెక్టులు. ఈ రెండూ రాష్ట్రానికి రెండు కళ్లులాంటివి. ఈ రెండూ పూర్తి చేసుకుంటే విభజనలో జరిగిన అన్యాయాన్ని, నష్టాన్ని పూడ్చుకొనే అవకాశం ఉంటుంది. రాష్ట్రాన్ని నాశనం చేసే హక్కు ఎవరికీ లేదు. పోలవరం ధ్వంసం జాతికి జరిగిన విద్రోహం. రాష్ట్ర అభివృద్ధికి జలవిద్యుత్ కీలకం. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే వ్యవసాయ రంగానికి ఊతం వస్తుంది. విభజన వల్ల జరిగిన నష్టం కంటే జగన్ చేసిన నష్టమే అధికం. 2014-19 మధ్య పోలవరానికి రూ.11,762 కోట్లు ఖర్చు చేశాం. వైకాపా ప్రభుత్వం కేవలం రూ.4,167 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. జగన్ మూర్ఖత్వం వల్లే
డయాఫ్రమ్ వాల్ దెబ్బతింది. జగన్ ప్రమాణం చేస్తూనే పోలవరం పనులు ఆపేశారు' అన్నారు.ప్రత్యామ్నాయం లేకుండా కాంట్రాక్టర్లను తొలగించారు. సమర్థులైన అధికారులను బదిలీ చేశారు. డయాఫ్రమ్‌వాల్ దెబ్బతిందని హైదరాబాద్ ఐఐటీ బృందం చెప్పింది. ఆ విషయం జగన్‌కు రెండేళ్ల తర్వాత తెలిసింది. కాంట్రాక్టర్లను మార్చొద్దని పీపీఏ హెచ్చరించింది. 2009లోనూ వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చారు. వైఎస్ కాంట్రాక్టర్‌ను మార్చడం వల్ల హెడ్ వర్క్స్ నిలిచిపోయాయి. ఆయన చేసిన తప్పే జగన్ కూడా చేశారు. పీపీఏ హెచ్చరికలను జగన్ పెడచెవిన పెట్టారు. 2019 ఆగస్టు 16న సీఎస్‌కు పీపీఏ లేఖ రాసింది. ఏజెన్సీలను మార్చొద్దని స్పష్టంగా చెప్పింది. నీతిఆయోగ్ బృందం నాటి సర్కారు తప్పిదాలను ఎత్తి చూపింది. కాఫర్ డ్యామ్ గ్యాప్‌లు పూర్తి చేసేటప్పుడు ఏజెన్సీని మార్చారు. 2018లో డయాఫ్రమ్‌వాల్‌ను రూ.436 కోట్లతో మేం పూర్తి చేస్తే.. దాని మరమ్మతులకే రూ.447 కోట్లు ఖర్చయింది. కొత్త డయాఫ్రమ్ వాల్ నిర్మాణానికి రూ.990 కోట్లు ఖర్చవుతుంది. దీని నిర్మాణానికి కనీసం రెండు సీజన్లు అవసరం. కాఫర్ డ్యామ్ సీపేజ్ వల్ల ఏ పనులూ చేసే పరిస్థితి లేదు. జగన్ చేసిన విధ్వంసంతో పోలవరం ప్రాజెక్టు భౌగోళిక పరిస్థితులు మారాయి. జగన్ సర్కార్ అసమర్థతతో గైడ్‌బండ్ కుంగిపోయింది. రూ.80 కోట్లతో నిర్మించిన ఈ గైడ్‌బండ్ నిరుపయోగంగా మారింది. తెదేపా హయాంలో పోలవరం 72 శాతం పూర్తయితే.. వైకాపా హయాంలో కేవలం 3.84 శాతం పనులే జరిగాయి. పోలవరానికి కేంద్రం ఇచ్చిన నిధుల్లో రూ.3,385 కోట్లు మళ్లించారు. తెదేపా హయాంలో పోలవరం పనులకు ప్రశంసలు దక్కితే.. వైకాపా హయాంలో పీపీఏ, ఐఐటీ నిపుణుల చీవాట్లు దక్కాయి. పోలవరం మరమ్మతుల కోసం అమెరికా, కెనడా నుంచి నిపుణుల్ని రప్పిస్తున్నాం. వాళ్లు ఇక్కడే ఉండి పర్యవేక్షిస్తారు. ఏజెన్సీని మార్చకపోతే 2020 నాటికే ప్రాజెక్టు పూర్తయ్యేది. జగన్ సర్కారు నిర్లక్ష్యంతో రూ.4,900 కోట్ల నష్టం జరిగింది. ఖర్చు 38 శాతం పెరిగింది. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యుత్ ఉత్పత్తి కోల్పోయాం. దీని ద్వారా రూ.3 వేల కోట్లు నష్టపోయాం. పోలవరం ఆలస్యంతో రైతులకు రూ.45 వేల కోట్ల నష్టం జరిగింది' అని వివరించారు. అంతర్జాతీయ, దేశీయ నిపుణుల సాయంతో సమస్యని అధిగమిస్తాం. కేంద్ర ప్రభుత్వ తోడ్పాటుతో సవాళ్లు అధిగమిస్తాం. ప్రాజెక్టు కట్టడం కంటే మరమ్మతు ఇంకా కష్టమైన పని. పోలవరం కోసం మేం పడిన శ్రమను జగన్ వృథా చేశారు. అర్హత లేనివారికి అధికారం వస్తే అరాచకాలే జరుగుతాయి. కాఫర్ డ్యామ్ ఎక్కడ ఉందో తెలియని వారు మాపై విమర్శలు చేశారు. పోలవరం ఎంతకాలంలో బాగు చేయగలమో నిపుణులే తేల్చాలి. జగన్ అరాచకంతో నిపుణులు కూడా భయపడే పరిస్థితి వచ్చింది. పోలవరంలో తప్పులు చేసిన అధికారుల్ని మారుస్తున్నాం. పోలవరంలో ప్రధాన దోషిని జనం ఇంటికి పంపారు. పోలవరం ఎత్తు విషయంలో రాజీ లేదు. అందరం సమష్టిగా పనిచేసి ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా' అని చంద్రబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిలా భావిస్తున్న పోలవరం ప్రాజెక్ట్ (ఖన్గీ÷జీలజీసజీప) నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు (అరజీనిటసజీశిజీశిబీ ఔజీతిటబీ) ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో చాటి చెప్పే విషయం ఒకటి వెలుగుచూసింది. ప్రాజెక్టు నిర్మాణానికి ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా మొదటి నుంచి ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించారు. అందులో భాగంగా తెలంగాణలోని నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భాగమైన ఏడు ముంపు మండలాలను విజయవంతంగా ఏపీలో విలీనం చేయించారు. ఈ ఏడు మండలాలను ఇవ్వకపోతే ప్రాజెక్టు నిర్మాణం జరగదని భావించిన ఆయన.. ఎట్టి పరిస్థితుల్లోనూ మండలాల విలీనానికి పట్టుబట్టారు. ఇదే విషయాన్ని కేంద్ర ప్రభుత్వానికి ఖరాఖండిగా చెప్పారు. విలీనం చేయకపోతే సీఎంగా తాను ప్రమాణ స్వీకారం చేయబోనని కేంద్ర పెద్దలకు చంద్రబాబు తెగేసి చెప్పారు. 2014 అసెంబ్లీ ఎన్నికల అనంతరం జరిగిన ఈ కీలక పరిణామాన్ని చంద్రబాబు శుక్రవారం వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ప్రస్తావించారు. ఈగా 2024 ఎన్నికల మాదిరిగా 2014లో కూడా బీజేపీ-టీడీపీ కలిసి పోటీ చేయగా జనసేన



మధ్యకాలంలో పో... పరుగులు పెట్టార... పీపీఏ, కేంద్ర జల... తీసుకున్నారు. ప్ర... స్థాయిలో పనులు... పోలవరం ప్రాజెక్... ఏళ్ల కాలంలో ఏ... పర్యటనకు వెళ్లార... సమీక్షలు నిర్వహి... మొత్తం 72 శాతం పనులు జరగగా అందుకు రూ.11,537 కోట్లను ప్రభుత్వం వెచ్చించింది. ఒక్క రోజులోనే స్పిల్ ఛానల్‌లో 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేసి నాటి ప్రభుత్వం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించింది. రెండు కిలోమీటర్ల పొడవుతో 100 మీటర్ల పైగా లోతుతో డయాఫ్రం వాల్ నిర్మాణం చేపట్టారు. స్పిల్ వే గేట్ల డిజైన్లు సిద్ధం చేసి.. గేట్ల అమరిక సైతం అప్పట్లోనే ప్రారంభించారు. అప్పట్లో జల వనరుల శాఖా మంత్రులుగా ఉన్న ఉమాభారతి, నితిన్ గడ్కరీలు పోలవరం వచ్చి పనులు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రాజకీయ నేరస్థులకు రాష్ట్రంలో ఎక్కువ భద్రత ఉందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఒక ముఖ్యమంత్రికి 986 మందితో భద్రతా? అని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పోలవరంపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా గత సీఎం జగన్ భద్రత అంశంపై విలేకర్లు అడిగిన ప్రశ్నపై చంద్రబాబు స్పందించారు. ఒక ముఖ్యమంత్రి భద్రతకు 986 మంది సిబ్బంది కావాలా? అదీ పరదాలు కట్టుకొని తిరగడానికి..! మేం వెళ్లినా పరదాలు కట్టేస్తున్నారు.. ఏంటయ్యా ఇది అని అడిగితే అలవాటైపోయింది సర్ అంటున్నారు. పరదాలు కట్టడం, చెట్లు కొట్టేయడమేంటి? అవసరమైన మేరకే ట్రాఫిక్ ఆపాలని చెబుతున్నా. నాకు రెండు నిమిషాలు లేటైనా ఫర్వాలేదు.. నేను నిలబడతాను. వాళ్లంతా వెళ్లాకే వెళ్తానని చెబుతున్నా. ఎక్కువ టైం ఎక్కడా ఆఫ్ చేయొద్దని మంత్రులకు, కేబినెట్ సమావేశంలోనూ చెప్పాను. ఎలాంటి ఆర్భాటాలూ వద్దని చెప్పా. మనమేం రాజులం కాదు.. డిక్టేటర్లం కాదు.. ఇష్టానుసారం చేయడానికి. ప్రజాసేవకులుగా ప్రవర్తించమంటున్నా అని చంద్రబాబు అన్నారు.

## పివి ఆర్థిక సంస్కరణలే దేశానికి దిక్సూచి

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ నేతలు అంజలి ఘటించారు. రాష్ట్రానికి, దేశానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేసిన గొప్ప మేధావి పీవీ నరసింహా రావు. భూ స్వామ్య కుటుంబంలో పీవీ జన్మించారు. తనకు గల 1200 ఎకరాల్లో 1000 ఎకరాలను పేదలకు పంచారు. పీవీ నరసింహ రావు అమలు చేసిన భూ సంస్కరణలతో రైతు కూలీలకు భూమి దక్కిందని చెప్పొచ్చు. ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రిగా, కేంద్ర విద్యాశాఖ మంత్రిగా కూడా పనిచేశారు. ఏపీ సీఎం పదవి చేపట్టి భూ సంస్కరణలను అమలు చేశారు. పదవి చేపట్టిన వన్నె తీసుకొచ్చారు. పీవీ విద్యాశాఖ మంత్రిగా ఉన్న సమయంలో గురుకుల విద్యను ప్రవేశపెట్టారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో నవోదయ పాఠశాలలను ప్రారంభించారు. జైళ్ల శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఓపెన్ జైల్ అనే పద్ధతికి శ్రీకారం చుట్టారు. సీఎంగా భూ సంస్కరణలు, ప్రధానిగా ఆర్థిక సంస్కరణలను అమలు చేశారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అండ

మొదటిపేజీ తరువాయి..

సహకారాలతో తనకిచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితుల్లో వమ్ము చేయనన్నారు. తనపై టిడిపి గురుతరమైన బాధ్యత ఉంచిందని తెలిపారు. పార్టీ కార్యకర్తల సమస్యల్ని పరిష్కరించేందుకు కేంద్ర కార్యాలయంలో



నిరంతరం ఓ మంత్రి అందుబాటులో ఉండే విధంగా కార్యాచరణ రూపొందిస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. 2024లో కార్యకర్తలు ఏ స్ఫూర్తితో పని చేశారో అదే స్ఫూర్తి 2029 ఎన్నికల వరకు కొనసాగుతుందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జేబు దొంగలు హల్ చల్ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పలువురు నేతల డబ్బులు జేబు దొంగలు తస్కరించారు. సుమారు రెండు లక్షల రూపాయలకు పైగా జేబు దొంగలు తస్కరించినట్లు సమాచారం. సీసీటీవీ ఫుటేజ్ ద్వారా దొంగలను టీడీపీ కార్యాలయ సిబ్బంది గుర్తించారు. జేబు దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. జేబుదొంగల నుంచి సుమారు లక్ష రూపాయలకు పైగా డబ్బులను పోలీసులు గుర్తించారు.

## కూతురు వెంటపడొద్దని మందలింపు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నాడు. నిత్యం భవానీపురం నుంచి రాకపోకలు సాగిస్తున్నాడు. ఆయన కుమార్తె దార్శిని ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ విజ్ఞాన్ విహార్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మణికంఠకు ఇన్‌స్టాలో దార్శినితో పరిచయం ఏర్పడింది. నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను హెచ్చరించాడు. బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలన్నాడు. తన కుమార్తె జోలికి రావద్దని మణికంఠను హెచ్చరించాడు. దీంతో కొద్దిరోజులుగా దార్శిని అతడిని పక్కనపెట్టింది. పెళ్లి చేసుకోవాలని మణికంఠ చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది. దీనిపై శ్రీరామచంద్రప్రసాద్ కొంతమందిని తీసుకుని మణికంఠ ఇంట్లో పంచాయితీ పెట్టాడు. ఆ తర్వాత మణికంఠ ఇంట్లో రోజూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మణికంఠ తల్లి గురువారం ఇల్లు విడిచి వెళ్లిపోయింది. దీంతో మణికంఠ పగ పెంచుకున్నాడు. గురువారం శ్రీరామచంద ప్రసాద్ కుమార్తెను తీసుకుని బృందావన్ కాలనీలోని కిరాణా షాపునకు వచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసేసి ఇద్దరూ ఇంటికి బయల్దేరారు. పగతో రగిలిపోతున్న మణికంఠ కత్తి తీసుకుని బృందావన్ కాలనీకి వచ్చాడు. షాపునకు 100 మీటర్ల దూరంలో ఉన్న ఓ చెట్టు కింద నిలబడ్డాడు. తండ్రీకూతుళ్లు స్కూటర్‌పై వస్తుండగా, ఎదురుగా వెళ్లి బైకుతో ఢీ కొట్టాడు. కిందపడిపోయిన శ్రీరామచంద్రప్రసాద్‌పై కత్తితో పొడిచాడు. రోడ్డుపై పడిన తండ్రిని దార్శిని పక్కకు తీసుకెళ్లి కూర్చోబెట్టగానే మళ్లీ అతనిపై దాడి చేశాడు. దార్శిని ఎంత ఆపినా విచక్షణారహితంగా నరికాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించాడు. తనతో తిరిగిన వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని హెచ్చరించాడు. చుట్టుపక్కల వారు రాగానే మణి పరారయ్యాడు. శ్రీరామచంద్రప్రసాద్‌ను వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కృష్ణలంక పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసు పత్రి మార్చురీకి తరలించారు. కేసును కృష్ణలంక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మణికంఠను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## రాజకీయాలకు గుడ్‌బై చెప్పిన అలీ

మొదటిపేజీ తరువాయి..

ఇకపై సినిమాలు, షూటింగ్స్ పైనే దృష్టి పెడతానని, సామాన్యుడిలాగా ఐదేళ్లకోసారి వెళ్లి ఓటు వేసి వస్తానని అన్నారు. ఇక మీదట రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు అలీ. అలీ తన రాజీనామా లేఖను వైసీపీ అధినేత జగన్ కు పంపినట్లు తెలుస్తోంది.2019 ఎన్నికల సమయంలో వైసీపీలో చేరిన అలీ 2022 నుండి ఏపీ ప్రభుత్వానికి ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారుడిగా వ్యవహరించారు. 2019, 24 ఎన్నికల్లో వైసీపీ తరఫున రాష్ట్రమంతా ప్రచారం చేసిన అలీ.. రాజ్యసభ ఎంపీ పదవి, వక్ఫ్ బోర్డు ఛైర్మెన్, ఎమ్మెల్సీ ఇస్తారని భావించినా ఆయనకు ఏ పదవులు దక్కలేదు.గత ఎన్నికల్లో కూడా ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడ్డారు. ఇక కూటమి ప్రభుత్వానికి టాలీవుడ్ అంతా మద్దతు తెలుపుతున్న సందర్భంలో అలీ రాజకీయాలకు స్వస్తి పలకటం హాట్ టాపిక్ గా మారింది.

## బకాయిల వసూళ్లలో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

కింద చేపట్టిన పనులు, పథకాలకు సంబంధించి రూ.10232 కోట్ల బకాయిలు ఉన్నట్టు తేలింది. రోడ్లు, డ్రైన్లు, భవనాలు, వీధిలైట్లు, తాగునీటి సరఫరాకు సంబంధించి రూ.246 కోట్లు పెండింగ్ ఉన్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం కింద రూ.2532 కోట్ల పనులు చేయించింది. ఈ బిల్లులు చెల్లించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.1730 కోట్లు విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది కేవలం రూ.523 కోట్లు మాత్రమే కావడం గమనార్హం. మిగిలిన మొత్తం రూ.1206 కోట్లు ఇతర నవరత్నాలకు మళ్లించడం జరిగింది. దీంతో కాంట్రాక్టర్లకు బిల్లులు అందక పనులు అసంపూర్తిగా ఆగిపోయాయి. దీనిపై రివ్యూ కొనసాగుతోంది. స్మార్ట్ సిటీస్ ప్రాజెక్టుపైనా మంత్రి నారాయణ సమీక్షిస్తున్నారు.



## కూతురు వెంటపడొద్దని మందలింపు

మొదటిపేజీ తరువాయి..

నిర్వహిస్తున్నాడు. నిత్యం భవానీపురం నుంచి రాకపోకలు సాగిస్తున్నాడు. ఆయన కుమార్తె దార్శిని ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. విద్యాధరపురానికి చెందిన గడ్డం శివమణికంఠ విజ్ఞాన్ విహార్ స్కూల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. మణికంఠకు ఇన్‌స్టాలో దార్శినితో పరిచయం ఏర్పడింది. నాలుగేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం తెలిసిన శ్రీరామచంద్రప్రసాద్ కుమార్తెను హెచ్చరించాడు. బాగా చదువుకుని జీవితంలో స్థిరపడాలన్నాడు. తన కుమార్తె జోలికి రావద్దని మణికంఠను హెచ్చరించాడు. దీంతో కొద్దిరోజులుగా దార్శిని అతడిని పక్కనపెట్టింది. పెళ్లి చేసుకోవాలని మణికంఠ చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది. దీనిపై శ్రీరామచంద్రప్రసాద్ కొంతమందిని తీసుకుని మణికంఠ ఇంట్లో పంచాయితీ పెట్టాడు. ఆ తర్వాత మణికంఠ ఇంట్లో రోజూ గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో మణికంఠ తల్లి గురువారం ఇల్లు విడిచి వెళ్లిపోయింది. దీంతో మణికంఠ పగ పెంచుకున్నాడు. గురువారం శ్రీరామచంద ప్రసాద్ కుమార్తెను తీసుకుని బృందావన్ కాలనీలోని కిరాణా షాపునకు వచ్చాడు. రాత్రి 9 గంటల సమయంలో షాపు మూసేసి ఇద్దరూ ఇంటికి బయల్దేరారు. పగతో రగిలిపోతున్న మణికంఠ కత్తి తీసుకుని బృందావన్ కాలనీకి వచ్చాడు. షాపునకు 100 మీటర్ల దూరంలో ఉన్న ఓ చెట్టు కింద నిలబడ్డాడు. తండ్రీకూతుళ్లు స్కూటర్‌పై వస్తుండగా, ఎదురుగా వెళ్లి బైకుతో ఢీ కొట్టాడు. కిందపడిపోయిన శ్రీరామచంద్రప్రసాద్‌పై కత్తితో పొడిచాడు. రోడ్డుపై పడిన తండ్రిని దార్శిని పక్కకు తీసుకెళ్లి కూర్చోబెట్టగానే మళ్లీ అతనిపై దాడి చేశాడు. దార్శిని ఎంత ఆపినా విచక్షణారహితంగా నరికాడు. ఆ తర్వాత ఆమెను బెదిరించాడు. తనతో తిరిగిన వీడియోలు సోషల్ మీడియాలో పెడతానని హెచ్చరించాడు. చుట్టుపక్కల వారు రాగానే మణి పరారయ్యాడు. శ్రీరామచంద్రప్రసాద్‌ను వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే చనిపోయినట్టు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న కృష్ణలంక పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని ప్రభుత్వాసు పత్రి మార్చురీకి తరలించారు. కేసును కృష్ణలంక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మణికంఠను సైతం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## ఢిల్లీని ముంచెత్తిన భారీవర్షాలు

మొదటిపేజీ తరువాయి..

కొనసాగుతున్నాయి. ప్రమాదంలో పైకప్పు కింది పార్క్ చేసిన అనేక వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి. పైకప్పు కూలడంతో కారులోని వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా పలు విమనాలు రద్దు చేశారు.. కాగా..ఈ ఘటనపై కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు స్పందించారు. ఢిల్లీ విమానాశ్రయంలో వ్యక్తిగతంగా తాను పర్యవేక్షిస్తున్నట్టు చెప్పారు. క్షతగాత్రులకు చికిత్స కొనసాగుతోందని అని ట్వీట్ చేశారు. టెర్మినల్-1 దగ్గర సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం 2 వరకు టెర్మినల్-1 నుంచి డిపార్చర్‌కు బ్రేక్ ఇచ్చారు. పునరుద్ధరణ పనుల అనంతరం సర్వీసులను కొనసాగించనున్నారు. కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎయిర్ పోర్టుకు చేరుకుని.. టెర్మినల్ రూఫ్ పడిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులను వివరాలు అడిగితెలుసుకున్నారు.. దీంతో వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని సూచించారు. అయితే.. కూలిన టెర్మినల్ 16 ఏళ్ల క్రితం నాటిదని పేర్కొంటున్నారు. ఢిల్లీలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ప్రధాన రహదారుల్లో వర్షపు నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, ఘజియాబాద్, ఫరీదాబాద్ సహా ఎన్‌సీఆర్‌లో ఏకధాటిగా వర్షం పడుతోంది. ఆర్కేపురం, సరితా విహార్, మునిర్కా, ఇండియా గేట్ ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి. భారీ వర్షానికి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఇళ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. గత రాత్రి నుంచి ఢిల్లీలో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. కుండపోతగా కురుస్తున్న వర్షంతో రహదారులన్నీ జలమయమయ్యాయి. భారీగా వరద నీరు రావడంతో లోతట్టు ప్రాంతాల్లో నీళ్లు నిలిచిపోయాయి. రోడ్లపైకి వర్షం నీళ్లు చేరడంతో కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. వాహనాలు నెమ్మదిగా కదులుతుండడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. ఐతే ఉదయం నుంచి వర్షం పడుతుండడంతో వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు. ఈసందర్భంగా విమానయానశ్శాఖ మంత్రి రామ్మోమన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. ఇది చాలా తీవ్రమైన ఘటన అని వ్యాఖ్యానించారు.ఇక్కడ మీకు ఒక విషయం స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. ఈరోజు తెల్లవారుజామున కూలినది పాత భవనంలోని పైభాగం. దానిని 2009లో ప్రారంభించారు. ప్రధాని మోదీ ప్రారంభించిన భవనం అవతలివైపు ఉందని వెల్లడించారు. కూలిన భాగంలోని కొన్ని బీమ్‌లు తుప్పుపట్టి ఉన్నాయని ప్రశ్నించగా.. 'దీని గురించి ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు చర్య అవుతుంది. దీనిపై తనిఖీ చేయమని విమానాశ్రయ అధికారులను ఆదేశించాం. మంత్రిత్వ శాఖ, డీజీసీఏ విడివిడిగా దర్యాప్తు చేస్తుందని వెల్లడించారు. విమానాశ్రయంలో జరిగిన ఘటనపై కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఆ కూలిన టెర్మినల్‌ను ఇటీవలే ప్రధాని నరేంద్రమోదీ ప్రారంభించారని హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు ప్రియాంకాగాంధీ ఆరోపించారు. గత పదేళ్ల కాలంలో మోదీ ప్రభుత్వంలో చోటుచేసుకున్న అవినీతి, నేరపూరిత నిర్లక్ష్యం ఈ దుస్థితికి కారణం' అని దుయ్యబట్టారు. ఈ విమర్శలను ఉద్దేశించే కేంద్రమంత్రి బదులిచ్చారు. అదంతా తప్పుడు సమాచారం అని కొట్టిపారేశారు. కూలిపోయిన ఈ టర్మినల్ పైభాగాన్ని 2008-09 సంవత్సరంలో నిర్మించారని తెలిపారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ప్రభుత్వం తరఫున మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.20 లక్షల పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. గాయపడినవారికి ఒక్కొక్కరికి రూ.3 లక్షలు ఇస్తామని వెల్లడించారు. అలాగే సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల్ని ఆయన పరామర్శించారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ**

**రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్‌ల కమిషనర్లతో సమీక్ష**

**సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు**

**గత ప్రభుత్వంలో అవగాహన లేని పాలనతో కార్పొరేషన్లలో నిధులు నిల్**

**కార్పొరేషన్లలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చర్యలు**




(షణ్ముఖ వెలుగు బ్యూరో, నెల్లూరు, జూన్ 28)

సీజనల్ వ్యాధుల నియంత్రణతో పాటు మున్సిపల్ కార్పొరేషన్లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు టీడీపీ ప్రభుత్వం క్షేత్రస్థాయి నుంచి కృషి చేస్తుందని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. అమరావతి సచివాలయంలోని తన చాంబర్‌లో రాష్ట్రంలోని 17 మున్సిపల్ కార్పొరేషన్‌ల కమిషనర్లతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులైన డయేరియా, డెంగ్యూ మలేరియా, ఇతర వ్యాధుల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలను, త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు చేపడుతున్న పనితీరును అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న చర్యలను ఆరా తీశారు. ఈ సందర్భంగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ తాగునీటిని సక్రమంగా సరఫరా చేయడంతో పాటు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండేందుకు అధికారులకు పలు సూచనలు చేశామన్నారు. ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీటి సరఫరా చేయడం ధ్యేయమని తెలిపారు. ఇందుకోసం గతంలో టీడీపీ ప్రభుత్వహయాంలో రూ.5350 కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద మంజూరైన నిధులలో ఐదు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం రూ.429 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని ఎద్దేవాచేశారు. ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ఈ ప్రాజెక్ట్ మరికొన్ని రోజుల్లో ఎక్స్‌ఫేర్ కానుందని తెలిపారు. కానీ టీడీపీ ప్రభుత్వం వచ్చాక ఇంకొన్ని రోజులు టైం అడిగినట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు కనుక పూర్తి అయితే ప్రజలకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. అమృత్ 1, అమృత్ 2 ప్రాజెక్ట్‌లకు రూ.3362 కోట్లు గత టీడీపీ ప్రభుత్వంలో మంజూరు చేశామని తెలిపారు. గత ప్రభుత్వంలో మున్సిపల్ కార్పొరేషన్లకు వచ్చే నిధులను డెవర్ట్ చేయడంతో అభివృద్ధి జరగలేదని ఎద్దేవా చేశారు. కేంద్రప్రభుత్వ వాటాతో పాటు రాష్ట్ర ప్రభుత్వం షేర్ కలిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆ దిశగా టీడీపీ ప్రభుత్వంలో చర్యలు చేపట్టామని మంత్రి నారాయణ తెలియజేశారు. వర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, అందుకు తగినట్లు నివారణ చర్యలు చేపట్టేందుకు సిద్ధమయ్యామని తెలిపారు. జులై నెలాఖరలోపు కాలువల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా పూడికలు తీయాలని ఆదేశించిట్లు చెప్పారు. తాగునీరు కలుషితం కారణంగానే డయేరియా ప్రబలే అవకాశం ఉన్న క్రమంలో తాగునీటి విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గత ప్రభుత్వం అవగాహన లేని పాలన కారణంగా కార్పొరేషన్లలో నిధులు లేకుండాచేశారని, అయితే టీడీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్లను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన చర్యలను మంత్రి నారాయణ కార్పొరేషన్ల కమీషనర్లకు వివరించారు. నిరుపేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా టీడీపీ ప్రభుత్వపరిపాలన ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ సింఘాల్, సిడిఎంఏ శ్రీధర్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ ఆనందరావు, 17 మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు

**జవాబుదారితనంతో పని చేయాలి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు జవాబుదారీతనం, నిజాయితీ, బాధ్యతతో విధులను నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జిల్లా అధికారులతో సమావేశమై వివిధ శాఖల అధికారులను పరిచయం చేసుకుంటూ, ఆయా శాఖల ఆధ్వర్యంలో





అమలుచేస్తున్న ప్రాధాన్యత కార్యక్రమాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు ఖచ్చితంగా

4

# కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసిన ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

జిల్లా కలెక్టర్‌గా నూతన బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాని తన ఛాంబర్‌లో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమెకు పూల బొకేలు అందజేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పల్లపు శేషు కుమార్, రాష్ట్ర నాయకులు మేకపాటి మాల్యాద్రి,

(తరువాయి 4లో...)

# వలస పక్షిగా వచ్చిన నిన్ను నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారు

**మాజీ మంత్రి సురేష్ పై ఘాటు వ్యాఖ్యలు చేసిన మంత్రి డోలా**

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జూన్ 28)

కొండపి నియోజకవర్గానికి వలస పక్షిగా వచ్చిన నిన్ను నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారని, 24 వేల పై చిలుకు ఓట్లతో తనను ప్రజలు గెలిపించారని మాజీ మంత్రి ఆదిములపు సురేష్ పై రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఘాటు వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన మద్రిపూడిలో జరిగిన మండల స్థాయి కార్యకర్తల సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సభకు మండల పార్టీ అధ్యక్షులు శ్రీరెడ్డి నర్సారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి ప్రసంగిస్తూ మీ ప్రభుత్వం హయాంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును మార్చి మీ నాయకుడు పేరు పెట్టుకున్నప్పుడు నోరు విప్పని నీవు, అసెంబ్లీ సాక్షిగా తెలుగుదేశం పార్టీ దళిత ఎమ్మెల్యేలపైన దాడి చేసినప్పుడు మాట్లాడను నీవు ఈరోజు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని దుయ్య పట్టారు. మీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మా కార్యకర్తల పై తప్పుడు కేసులు





పెట్టిన మీరు శాంతి పద్ధతుల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు, శాంతి భద్రతలకు నిలయం తెలుగుదేశంపార్టీ అన్నారు. అభివృద్ధి ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా కార్యకర్తలు నాయకులు ఎప్పుడు ఫోన్ చేసినా నేను అందుబాటులోకి వస్తానని మీ అందరూ ఆశీస్సులతో నేడు నేను రాష్ట్ర మంత్రిని అయ్యానని మీ అందరికి హృదయపూర్వకమైన ధన్యవాదాలు అంటూ మంత్రి అభివాదం చేశారు. అనుకోను రీతిలో నేను అందు బాటులో లేకపోయినా మన యువ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ నాయకులు దామచర్ల సత్య దివంగత మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు కుమారుడు దామచర్ల పూర్ణచంద్రరావు మీకు అన్నివేళల అందుబాటులో

(తరువాయి 4లో...)

# కొండపి ఎస్సీ బాలికల ఆశ్రమ పాఠశాల

**ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి డోలా**

(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 28)

పేద ప్రజలకు ఉత్తమ విద్యను అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఎస్సీ గురుకుల బాలికల పాఠశాలలో వసతులు, వనరులు, విద్యా బోధన గురించి తెలుసుకు నేందుకు కొండపి ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పరిశీలిం చారు. కొండపి నియోజకవర్గంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి స్వయంగా పరిశీలించి బాలికలను అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు ఏర్పాటు చేసిన వసతులు, విద్యా బోధన, సిబ్బంది,

(తరువాయి 4లో...)

# ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు



అమలు చేస్తూ, వాటిని అర్హులైన ప్రతి లబ్దిదారునికి చేరేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చే ఆర్జీలను సంబందిత శాఖల అధికారులు వ్యక్తిగత బాధ్యత తీసుకుని జవాబుదారీతనంతో అర్జీదారులకు సంతృప్తికరమైన పరష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతికూల వార్తల నేపథ్యంలో ఆయా అంశాలపై విశ్లేషణ చేసుకుని వాటి పరిష్కార మార్గాలు, సమస్య మూలలు తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్, అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఇంచార్జి జిల్లా రెవెన్యు అధికారి విశ్వేశ్వరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస పక్షిగా వచ్చిన నిన్ను నియోజకవర్గ ప్రజలు తిరస్కరించారు



ఉండి మీకు సేవలు చేస్తారని మంత్రి సభాముఖంగా తెలిపారు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు రేగుల వీరనారాయణ లక్ష్మీ నరసింహ స్వామి ఆశ్రమం ఇన్చార్జ్ సారెడ్డి పుల్లారెడ్డి లు ఘాట్ రోడ్డు విషయమై వినతి పత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ ఎన్నికల సమయంలో మర్రిపూడి కొండపై వెలసిన శ్రీ పృదులగిరి లక్ష్మీనరసింహ స్వామి ఘాట్ రోడ్డు అభివృద్ధి విషయంలో నేను సత్య పూర్వచంద్రరావు హామీ ఇచ్చామని హామీని త్వరలోనే నెరవేరుస్తామని సవముఖంగా తెలిపారు.

మర్రిపూడి మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని స్వామి హామీ ఇచ్చారు. సభ అనంతరం మండల నాయకులు మంత్రి స్వామిని సన్మానించారు, అనంతరం మండల స్థాయి అధికారులు అందరూ ఒక్కొక్కరుగా మంత్రికి బొకేలు,సెలవులు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల అంగన్వాడి కార్యకర్తలు మంత్రి సెల్వ పూలమాలతో సత్కరించారు. అంగన్వాడి వర్కర్స్ సమస్యలను పరిష్కరించమని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఎర్రమోతు శ్రీనివాసులు, మాజీ జెడ్పిటిసి సభ్యులు తుళ్లూరి నరసింహారావు, సారెడ్డి యోగిరెడ్డి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గురిజాల పోలయ్య, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు గురిజాల నాగయ్య, జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గురిజాల బాబురావు మాదిగ, తెలుగుదేశం పార్టీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తెలుగుదేశం పార్టీ మండల స్థాయి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# కలెక్టర్ తమీమ్ అన్సారియాను కలిసిన ఆంధ్రప్రదేశ్ ఎడిటర్స్ అండ్ జర్నలిస్ట్ యూనియన్



ఆంధ్ర కలం ఎడిటర్ ఈర్ల శ్రీనివాసరావు, షణ్ముఖ వెలుగు స్టాప్ ఫోటోగ్రాఫర్ ఉబ్బా అశోక్, ఉదయక్షరం ఎడిటర్ సుబ్బారావు, న్యూస్ టైం రిపోర్టర్ సాయి, నేటి ఆయుధం రిపోర్టర్ కాలేషావలి, సుమన్ టీవీ ఒంగోలు యాంకర్ శైలజ, వీఎస్ఎన్ రిపోర్టర్ రాఘువ, ఫోటోగ్రాఫర్ బాబీ, ఫోటోగ్రాఫర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కొండపి ఎస్సీ బాలికల ఆశ్రమ పాఠశాల







వనరులు, గురించి అడిగి తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి డోలా విద్యార్థినులకు హామీ ఇచ్చారు. విద్యా బోధనలో గానీ వసతుల విషయంలోగాని సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకు రావాలని వారికి తెలిపారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.







## ఐటీఐ కళాశాలలో కోర్సులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాల"స్కిల్ హబ్" సెంటర్ ఒంగోలు నందు "జూనియర్ సాఫ్ట్‌వేర్ డెవలపర్" "సోలార్ ప్యానెల్ టెక్నీషియన్" కోర్సులను మూడు నెలలపాటు పదో తరగతి (పాస్ లేదా ఫెయిల్) ఆపై చదివిన నిరుద్యోగ యువతీ యువకులకు ఉచితంగా శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని జె. రవి తేజ, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ప్రకాశం జిల్లా తెలియజేశారు. ఆసక్తి గల యువతి యువకులు జులై 4వ తేదీ లోపు ప్రభుత్వ బాలుర ఐటీఐ కళాశాల "స్కిల్ హబ్" సెంటర్, ఒంగోలు నందు రిజిస్ట్రేషన్ చేసుకోగలరన్నారు. జులై 5వ తేదీన బ్యాచ్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు 7989244381 ను సంప్రదించాలన్నారు.

## ఆటోలను తనిఖీ చేసిన పోలీసులు



(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, జూన్ 28)

యాక్సిడెంట్స్ నియంత్రణలో భాగంగా మద్దిపాడు మండలంలో మద్దిపాడు ఎస్ఐ ఆధ్వర్యంలో ఆటోలను తనిఖీ చేసి పరిమితికి మించి ఎక్కువ మంది ప్యాసెంజర్లను ఎక్కించుకుని రూల్స్ కి విరుద్ధంగా డేంజరస్ డ్రైవింగ్ చేస్తున్న వాహనాలు గుర్తించి ఏడు ఆటోలు అండ్ డ్రైవర్స్ మీద కేసులు రిజిస్టర్ చేసి వారిని కోర్టుకు పంపిస్తున్నట్లు మద్దిపాడు ఎస్ఐ మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దిపాడు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## వేళాపాళా లేకుండా మంచి నీటి సరఫరా

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 28)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని నిర్మల్ నగర్, సుందర్ నగర్, రాజీవ్ నగర్ పరిధిలో మంచి నీరు నిర్ణీత సమయంలో కాకుండా ఎప్పుడు పడితే అప్పుడు సరఫరా చేస్తున్నారు. నిర్మల్ నగర్ ప్రాంతంలో రాత్రి 10.30 లేదా 11 గంటల సమయంలో వదుల్తున్నారు. ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న వయస్సులో పెద్దవారు, వ్యాధిగ్రస్తులు నానా అవస్థలు పడుతున్నారు. అంత సమయం వరకూ వేచి ఉండలేక పొరపాటున పట్టుకోకపోతే ఒక్కోసారి నాలుగు రోజులు రావు. ఇక వారి అవస్థలు చెప్పలేనివి కాదన్నారు. కార్పొరేషన్ వారు తమ సమస్యపై స్పందించి రాత్రి 7 గంటల కల్లా నీటిని సరఫరా చేసి, తమకు ఈ నరకం నుంచి విముక్తి ప్రసాదించాలని నిర్మల్ నగర్ వాసులు కోరుతున్నారు.

## అన్నార్తుల ఆకలి తీర్చేందుకే అన్నా క్యాంటీన్లు



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 28)

మాచర్ల పట్టణ పరిధిలో ఆకలితో అలమటించే నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టేందుకు అన్నా క్యాంటీన్లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్అండ్‌బి కార్యాలయం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించేందుకు తెలుగుదేశం పార్టీ చర్యలు తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభం అయ్యేందుకు కొంత సమయం పడుతున్నందున్నారు. అంతవరకు క్యాంటీన్ నిర్వహణ బాధ్యతలు తాము తీసుకుంటామంటూ ఆర్యవైశ్య సంఘ నాయకులు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. మానవసేవే మాధవసేవ అనే భావనతో క్యాంటీన్ నిర్వహణకు ముందుకు వచ్చిన సంఘ నాయకులకు ఎమ్మెల్యే జేబీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ చైర్మన్ కునిశెట్టి వెంకటేశ్వర్లు , టీడీపీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య, సురె యల్లమంద, మారం ప్రసాద్, సత్యం, కంభంపాటి అనిల్, చంటి, టీడీపీ, జనసేన, బీజేపీ, ఆర్యవైశ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులు స్కూల్ వస్తు సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి

### హెచ్‌ఎం సురేంద్ర కుమార్



(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, జూన్ 28)

మండలంలోని కలికివాయి పాఠశాల విద్యార్థులకు మెరుగైన విద్యావకాశాలు కల్పించేందుకు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిడమానూరి సురేంద్ర కుమార్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయుడు సురేంద్ర కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్జనలో ఏ విద్యార్థికి ఇబ్బంది ఉండకూడదని పాఠశాల కిట్‌లను విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకుంటూ భాష చదువుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న చింతలపూడి గాధి చౌదరి, మాజీ సర్పంచ్ చిదుపూడి వెంకటరత్నం, విశ్రాంత పథాన ఉపాధ్యాయుడు బి. వి.సుబ్బారెడ్డి, లంకపోతు సీతారామయ్య, ఉపాధ్యాయులు పి కోటేశ్వర రావు, ఎ.వెంకటస్వామి, కె.పద్మ,విజయ కుమారి, నాగరత్నం, వలి తదితరులు పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులు నిడమానూరి సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సభలో స్టూడెంట్ కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఒకటి నుంచి ఎనిమిదో తరగతి వరకు చదువుతున్న 90 మంది విద్యార్థిని, విద్యార్థులకు ఈ స్టూడెంట్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ మందలపు గాంధీ చౌదరి, సర్పంచ్ చిదుపూడి వెంకటరత్నం, రిటైర్ హెచ్‌ఎం బీవీ సుబ్బారెడ్డి, లంకపోతు సీతారామయ్య, ఉపాధ్యాయులు పి కోటేశ్వరరావు, ఏ వెంకటస్వామి, కె పద్మ, విజయ కుమారి, నాగరత్నం, పి వలి, తదితరులు పాల్గొన్నారు.

# చదువుకు పేదరికం అడ్డు కాదు

### కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 28)

షెడ్యూల్ తెగల పిల్లలకు గురుకుల పాఠశాలలు వరమని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. శుక్రవారం కనిగిరి పట్టణంలోని శివనగర్ కాలనీలో ఉన్న షెడ్యూలు తెగల బాలుర వసతి గృహాన్ని పర్యవేక్షించి వసతి గృహం యొక్క పరిసరాలు, పారిశుధ్యమును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వసతి గృహంలో భోజన సదుపాయము ఇతర సౌకర్యాల గురించి విచారించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు హాస్టల్లో నీటి ఇబ్బంది ఉందని చైర్మన్ దృష్టికి తీసుకు రాగ వెంటనే సంభంధిత అధికారులుతో మాట్లాడి పిల్లలకు నీటి వసతి కల్పించమని అదేసించ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ చదువుకు పేదరికం అడ్డు కాకుండా ప్రభుత్వాలు ఎన్నో పథకాలు పెట్టి విద్యార్థికి విద్యాభివృద్ధికి కృషి చేయడం చాలా సంతోషం ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలన్నీ విద్యార్థులు ఉపయోగించుకొవాల్లన్నారు. ఈ పాఠశాలలో చేరితే అన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తూ ఉన్నాయని ప్రతి ఒక్క విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ గురుస్వామిరెడ్డి, ఏఎన్‌ఎం వాసు, వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికలలో శాంతి భద్రతలను విజయవంతంగా నిర్వహించిన పోలీస్‌లకు ఎస్పీ అభినందన







(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, జూన్ 28)

సాధారణ ఎన్నికల సందర్భంగా కొండపి నియోజకవర్గంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేందుకు, ఓట్ల లెక్కింపు, అనంతరం శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా బందోబస్తు నిర్వహించిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గరుడ్ సుమిత్ సునీల్ అభినందించారు. 2024 సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రకాశం జిల్లా పోలీస్ యంత్రాంగం కొండపి నియోజకవర్గంలో చేపట్టిన ముందస్తు జాగ్రత్తలు, పోలింగ్ రోజు ఎటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా పోలింగ్ కేంద్రం స్థాయి నుండి నియోజకవర్గం స్థాయి వరకు పోలీస్ అధికారులు ఎప్పటి కప్పుడు సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ పర్యవేక్షించి ఏటువంటి శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చేపట్టిన చర్యలను ఎస్పీ అభినందించారు. దానిలో భాగంగా జిల్లా ఎస్పీ సింగరాయకొండ సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ తుళ్లూరు శ్రీరాం, ఎఎస్ఐ మహబూబ్ బాషాలను అభినందిస్తూ గౌరవంగా అభినందన పత్రం అందజేసి గౌరవించారు. ఈ సందర్భంగా సిఐ రంగనాథ్, ఎస్ఐ శ్రీరాంలు తమకి సహకరించి ఎన్నికల బందోబస్తును విజయవంతంగా నిర్వహించిన పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## పనులు లేక ఖాళీగా ఉన్నాం

### ఉపాధి హామీ పని కల్పించండి

### ఎంపీడీఓకు అర్జీ అందజేసిన ఎస్సీ పాలెం కూలీలు



(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, జూన్ 28)

మండలంలోని పుల్లలచెరువు గ్రామ పంచాయతీకి చెందిన ఉపాధి హామీ కూలీలు శుక్రవారం ఎంపీడీవోకి ఉపాధి కల్పించవలసిందిగా కోరుతూ అర్జీ సమర్పించారు. కూలీలు ఎంపీడీవోతో మాట్లాడుతూ పనులు లేక ఖాళీగా ఇంటి వద్దనే ఉంటున్నామని, ఉపాధి హామీ పనులు కల్పిస్తే పనులు చేసుకుంటూ మాకు కేటాయించిన వంద రోజులు పూర్తి చేసుకునేలా పనులకు వెళ్తామని దయచేసి సోమవారం నుంచి పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను కోరారు. ఎంపీడీవో సంబంధిత ఏపీవోని పిలిచి ఉపాధి హామీ కూలీల సమక్షంలో సోమవారం నుంచి పనులు కల్పించాలని ఏపీవోకి కూలీలు ఇచ్చిన అర్జని ఇచ్చి పని కల్పించమని చెప్పారు. ఏపీవో పని కల్పిస్తాడో లేదంటే కాలయాపన చేస్తూ కూలీల కడుపు కొడతాడో వేచి చూడాలి.

# డెటాల్ బనేగా స్వస్థ ఇండియా



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జూన్ 28)

వినుకొండ మండల్ రిసోర్స్ సెంటర్‌లో డెటాల్ బనేగా స్వస్థ ఇండియా కార్యక్రమంలో భాగంగా గ్రామాలయ, సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రెండో బ్యాచ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. ఈ ట్రైనింగ్‌లో వినుకొండ, నూజండ్ల మండలం నుండి 50 మంది సైన్స్, నోడల్ టీచర్స్ హాజరయ్యారు. ముఖ్య అతిథిగా జిల్లా సమగ్ర శిక్ష, శ్రీనివాస రావు, వినుకొండ, నూజండ్ల మండలం విద్యాశాఖ అధికారులు, హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులకు డేటాల్ హ్యాండ్ వాష్ పరిశుభ్రత సంప్రదాయంను ఏ విధంగా సుస్థిరంగా తీసుకెళ్లాలని శిక్షణ కార్యక్రమంలో వివరించారు. టీచర్ కర్కులం మాన్యువల్‌లోని అంశాలను తెలియజేయడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తూ పాఠాశాలలో నిర్వహించాల్సిన ఆక్టివిటీస్ గురించి రిసోర్స్ పర్సన్ శిక్షణ ఇచ్చారు. హైజిన్ కార్నర్, బడ్డీ కిట్‌ల పై అవగాహనా, డెమో ద్వారా క్రీములు, వైరస్ ఏ విధంగా ఒకరు నుంచి మరొకరికి వ్యాప్తి చెందుతుందనేది చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్తమ టీచర్స్‌కి శాలువా, మెమోంట్‌తో అభినందిచడం జరిగింది. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో డీబీఎస్ఐ ప్రాజెక్ట్ స్టేట్ మేనేజర్ ఏఎస్ కుమారి, జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ లక్ష్మి తోడేటి, రిసోర్స్ పర్సన్ డి పావని పాల్గొన్నారు.





# ఘనంగా మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జూన్ 28)

మాజీ ప్రధాని పివి నరసింహారావు జయంతి వేడుకను వికలాంగుల హక్కుల వేదిక కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లికార్జునరావు బ్రాహ్మణ సంఘం రాష్ట్ర సెక్రటరీ సంగరాజు సాయి మనోజ్, ఎన్జీవో రాష్ట్ర నాయకులు సింగంపల్లి రాంప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఐవి నారాయణ, బిజెపి నాయకులు ఓలేటి రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రిగా పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు దేశానికి ఆదర్శమని అన్నారు పీవీ నరసింహారావు భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా పనిచేసిన కాలంలో భూ సంస్కరణలు తీసుకు వచ్చి వేలాది భూములను ఆయన సొంత భూములను సైతం పేదలకు పంపిణీ చేసిన ఘనత పీవీ నరసింహారావుకి దక్కుతుందన్నారు. మైనార్టీ ప్రభుత్వాన్ని ఐదు సంవత్సరాల పాటు నడిపి దేశాన్ని ఆదర్శవంతంగా పరిపాలన సాగించారని అన్నారు పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు పవని మురళీధర్ రావు, ఎస్వీఎల్ నారాయణ, ధూళిపాళ్ల రమణమూర్తి, లోక రమేష్ చంద్ర, రావినూతల రమేష్, రవి, సంగుబట్ల ఇందు శర్మ, సాదు చలపతిరావు, చకిలం మురళి, సురభి, సురేష్, ధూళిపాళ్ల ప్రసాదు, సాయినాథ్ శర్మ, రామచంద్రుని కిషోర్, కొండూరి సుబ్రమణ్యం, వల్లేటి రాధాకృష్ణమూర్తి, అయినంపూడి చంద్రశేఖర్, సురభి పవన్, వికలాంగుల నాయకులు సురభి వెంకటసుబ్బయ్య, పాడుగు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.









# వల్లూరమ్మ తల్లిని దర్శించుకున్న పామూరు పట్టణ రెండో ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వల్లూరమ్మ తల్లి దేవస్థానాన్ని శుక్రవారం పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపిటిసి సభ్యులు ఆకుపాటి వెంకటేష్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో ఆయనకు ఘన స్వాగతం పలికి వేద పండితులతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి అభినందనలు తెలిపిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 28)

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడిగా పల్లా శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం మంగళగిరిలోని కేంద్ర పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీ నాయకులు మంగళగిరి చేరుకున్నారు. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం అనంతరం గునుపూడి భాస్కర్ పల్లా శ్రీనివాస్ యాదవ్ కు పూలబొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.







అనంతరం రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితను కలిసి ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పలువురు మంత్రులను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, సామి రాజ, ఉప్పు నాగేశ్వరరావు, ఎన్నమూరి నారాయణ, కోటి, తదితరులు పాల్గొన్నారు.

## ఇదే మన భాగ్యనగరం దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

ఒంగోలులోని భాగ్యనగర్ 4వ లైన్ వద్ద మురికి కాలువలో వ్యర్థ పదార్థాలు అడ్డుపడటంతో మురికి నీరంతా రోడ్డుపైకి చేరి దుర్వాసన కలుగుతుంది. రోడ్డుపై వెళ్లే వాహ నాలు, నడుచుకుంటూ వెళ్లే ప్రజలు గాని ఆ మురికి నీళ్లలోనే వెళ్లాల్సి వస్తోంది. వర్షం పడినప్పుడు గాని మున్సిపల్ సిబ్బంది డ్రైనేజీ తీయక పోవడంతో పోవడంతో, అప్పుడప్పుడు ఇలా మురికి నీరు రోడ్డుపైకి చేరుతున్నట్టు, దానివల్ల దుర్వాసన వస్తుందని స్థానిక ప్రజలు తెలిపారు. మున్సిపల్ సిబ్బంది, ఎమ్మెల్యే శాశ్వత పరిష్కారం చూపి దుర్వాసన బారి నుంచి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీ





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 28)

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారీ స్థానిక మామిడిపాలెంలోని ఈవీఎం గోదాములను శుక్రవారం తనిఖీ చేశారు. త్రైమాసిక తనిఖీలలో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం గోదాము షట్టర్లకు వేసిన సీలును ఓపెన్ చేసి లోపలి పరిస్థితిని పరిశీలించారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో వినియోగించని (నాన్ పోల్డ్) ఈవీఎంల పరిస్థితిని ఆమె ప్రత్యక్షంగా చూసి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నాన్ పోల్డ్ ఈవీఎంలు 1600 ఇక్కడ భద్రపరిచినట్లు అధికారులు ఆమెకు వివరించారు. ఈవీఎంల పరిస్థితి, ఇక్కడ కల్పిస్తున్న భద్రత, సీసీటీవీ ల ద్వారా పర్యవేక్షిస్తున్న విధానం పై ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. వీటికి సంబంధించిన నివేదికను ఎన్నికల సంఘానికి పంపుతామని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇంచార్జి డిఆర్ఓ విశ్వేశ్వరరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు కాలేషా (టిడిపి), రాజశేఖర్ (బిజెపి), రసూల్ (కాంగ్రెస్), సుదర్శనరావు (ఆప్), సయ్యద్ హనీఫ్ (సిపిఎం), జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు

### క్యాన్సర్ పై అవగాహన కల్పించిన ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ చాపల శాంతకుమారి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

మహిళల్లో సంభవించే బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ నివారణపై ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ చాపల శాంతకుమారి అవగాహన కల్పించారు. ఏపీపీటీడీ, ఏపీ జెఎసి అమరావతి ప్రకాశం రీజియన్ మహిళా విభాగాల ఆధ్వర్యంలో ఒంగోలు ఆర్టీసీ బస్టాండ్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జరిగిన సదస్సులో ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి అమరావతి జేఏసీ ప్రకాశం రీజియన్ మహిళవిభాగం ప్రధాన కార్యదర్శి సిహెచ్ శ్రీదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ ఇటీవల మహిళలు ఎక్కువశాతం క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. చాలామంది బ్రెస్ట్ క్యాన్సర్,సర్వేకల్ క్యాన్సర్ తో అనారోగ్యం పాలవుతున్నారని ఆమె అన్నారు. వీటిపై ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటే క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని పేర్కొన్నారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో సర్వైకల్ క్యాన్సర్‌కు సంబంధించి వ్యాక్సిన్ ఉందని 9 నుండి 35 సంవత్సరాల లోపు వారికి దశలవారీగా వాక్సినేషన్ డోస్ అందించబడుతుందని పేర్కొన్నారు బ్రెస్ట్ క్యాన్సర్ కి సంబంధించి సెల్ఫ్ చెక్ ద్వారా ముందస్తుగా క్యాన్సర్ కారకాలను కనుగొనవచ్చు అని పేర్కొన్నారు. అమరావతి జేఏసీ మహిళా విభాగం జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగవంతం చేయాలని ఏపీ జెఎసి మహిళా విభాగం కార్యదర్శి సిహెచ్ శ్రీదేవి పేర్కొన్నారు. అనంతరం క్యాన్సర్‌పై అవగాహన కల్పించిన డాక్టర్ చాపల శాంతకుమారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అమరావతి జేఏసీ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు సి తిరుపతమ్మ, దయామణి, జయమ్మ, సుమలత, కల్పన, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అందుబాటులో ఉండాలి

### ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 28)

వ్యవసాయం భారంగా భావిస్తున్న ప్రస్తుత తరుణంలో వ్యవసాయాధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కోరారు. స్థానిక వ్యవసాయ కార్యాలయ ప్రాంగణంలో రైతులకు శుక్రవారం సబ్సీడి విత్తనాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సరైన సేవలు అందలేదన్నారు. పొలాల్లోకి వెళ్ళి ఎప్పటికప్పుడు రైతులకు సూచనలు ఇస్తూ పంట దిగుబడి పెంచేందుకు వ్యవసాయ శాఖ అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రైతులకు ప్రభుత్వ పథకాలన్నింటి పై సరైన అవగాహన లేదన్నారు. రైతులకు అవగాహన కల్పిస్తూ ఈ క్రాప్ నమోదు, ఇన్సురెన్సు సౌకర్యం పొందేలా ఏ విధంగా చేయాలో వారికి సూచనలు ఇవ్వాలన్నారు. రైతు లేనిదే మానవ మనుగడ కష్టమన్నారు. రైతులు కూడా వ్యవసాయ కూలీలుగా మారుతున్న ప్రస్తుత తరుణంలో రైతే రాజు అన్న నినాదాన్ని నిజం చేయాలన్నారు. ఈ ఏడాది పొగాకు పంట తప్ప ఏ పంటలు కూడా రైతులకు ఆశించిన మేర ఆదాయం రాలేదన్నారు. పొగాకు రైతులు తమ వద్ద ఉన్న పొగాకును దళారులకు అమ్ముకోవద్దని, మిగిలిన పొగాకును కూడా కేంద్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అందుకు సంబంధించి త్వరలో జీఓ వస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఇప్పటికే మిగిలిన పొగాకు కొనుగోలు పై కేంద్రంతో మాట్లాడడం జరిగిందన్నారు. రైతులు కూడా వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి పొందేందుకు కృషి చేయాలన్నారు. రసాయణ ఎరువుల వాడకాన్ని కూడా తగ్గించాలని, ప్రకృతి వ్యవసాయం పట్ల రైతులు మక్కువ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, ఎంపిపి డి ప్రకాశం, జడ్పీటిసి ఎం కస్తూరిరెడ్డి, వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.



## లాడ్జీలను ఆకస్మిక తనిఖీ చేసిన నెల్లూరు పోలీసులు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 28)

నేర నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టేందుకు లాడ్జిలను జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హఫీజ్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు తావిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసాంఘీక కార్యకలాపాల అడ్డుకట్ట వేయడమే లక్ష్యంగా ఈ తనిఖీలు చేపట్టామన్నారు. లాడ్జీల్లో పోలీసులు ప్రతీ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రాత్రి వేళల్లో లాడ్జిలలో బస చేసిన వ్యక్తులను ప్రశ్నిస్తూ, వారి వివరాల పై ఆరా తీశారు. లాడ్జిల యాజమాన్యం ఇతర రాష్ట్రాలకు చెందిన ఎవరైనా అనుమానాస్పదంగా అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు, కొత్త వ్యక్తులను చెక్ చేసి వారి యొక్క వేలిముద్రలు తీసుకుంటూ, నేరములు జరుగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను యాజమాన్యాలకు వివరించారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, నేర నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.

# కష్టపడి నిజాయితీగా పని చేయండి

### వీవోఏలకు సూచించిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జూన్ 28)

వీవోఏలందరూ కష్టపడి పని చేసి నిజాయితీగా పేదలకు సేవ చేయాలని కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు. తనను గౌరవంగా మర్యాదపూర్వకంగా కలవటానికి వచ్చినటువంటి హనుమంతుడుపాడు మండల నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ నేను పదవి వ్యామోహంతో ఎమ్మెల్యేగా గెలవలేదని కనిగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలను ఉద్దేశంతో ఎన్నికల్లో పోటీ చేసి గెలవడం జరిగిందన్నారు. ప్రజలు నా సేవను గుర్తించి నన్ను ఎమ్మెల్యేగా మంచి మెజార్టీతో గెలిపించాలని ప్రజలు ఇచ్చిన ఈ పదవిని ప్రజా సంక్షేమం కోసం వెచ్చిస్తానని, మీరు కూడా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సేవలు అందించి నిజాయితీగా కష్టపడి పనిచేసే ప్రభుత్వానికి మంచి గుర్తింపు తేవాలని తద్వార కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఈ ప్రభుత్వం సేవలో సంతృప్తిగా అందించే దానిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు . హనుమంతునిపాడు మండలం వీవోఏల నాయకులు మాట్లాడుతూ మా మండలం నుంచి శాసనసభ సభ్యులుగా కనిగిరి నియోజకవర్గంలో మీరు గెలుపొందడం మాకు సంతోషంగా ఉందని నీ సూచన మేరకు నిజాయితీగా కష్టపడి పేదలకు సేవలు అందిస్తూ పనిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాణి మనీషా, సిద్ధమ్మ కుమారి, రేవతి భాగ్యమ్మ, రాములమ్మ, రుతమ్మ, మెట్టిల, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడా స్ఫూర్తితో యువకులు నైపుణ్యాన్ని పరీక్షించుకోవాలి

## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, జూన్ 28)

యువకులు క్రీడా స్ఫూర్తితో తమలో దాగివున్న ప్రతిభను నైపుణ్యాన్ని వెలికి తీసి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆకాంక్షించారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని బంగ్లా క్రికెట్ మైదానంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ అన్వర్ బాషా ఆధ్వర్యంలో జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్సాహాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే పరిచయం చేసుకొని క్రికెట్ బ్యాట్ చేతబట్టి ఆటలను ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా 1,3318 రెండో బహుమతి 93,318 మూడో బహుమతి 63,318 నాలుగో బహుమతిగా 33,318 మ్యాన్ ఆఫ్ ది సిరీస్ పదివేల రూపాయలు బెస్ట్ బ్యాట్స్మెన్ బెస్ట్ బౌలర్ ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమ్మెర దుర్గారావు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి సయ్యద్ అన్వర్ భాష, అక్కిరెడ్డి నాగూర్ భాష, ఓర్సు క్రాంతి రామ టాకీస్ జానీ ఖాజా కుమార్, మదీన్ లాలా వినోద్, వాత్సవ్, కరీం, సమీర్, తెలుగుదేశం, జనసేన ,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# మండల బీజేపీ కమిటీ కార్యవర్గ సమావేశం

(షణ్ముఖ వెలుగు, చేజర్ల, జూన్ 28)

మండలంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు గుండాల విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ మోర్చాల పూర్తి కమిటీలు వేశారు. రాబోవు కాలంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం గురించి, ఎన్డీఏ భాగస్వామి కూటమి తెలుగుదేశం పార్టీతో కలిసి ప్రజా సమస్యల పై మండలంలోని అభివృద్ధి కార్యక్రమాల పై ఏ విధంగా ముందుకెళ్లాలి అనే విషయాలపై చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మండల భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బత్తల కిష్టయ్య, భాజపా కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు అల్లంపాటి నారాయణరెడ్డి, మండల యువ మోర్చా అధ్యక్షులు మహేష్ నాయుడు, మండల ప్రధాన కార్యదర్శులు కామంచి భద్రయ్య, లాలి వెంకటయ్య, మండల ఉపాధ్యక్షులు కుండ కోటిరెడ్డి, మండల కార్యదర్శి తేల ప్రతాపరెడ్డి, మండల కిసాన్ మోర్చ అధ్యక్షులు పెంచలయ్య, మండల పదాధికారులు గొల్లపల్లి, బీజేపీ నాయకులు మీసాల నాగేశ్వరరావు, కొమ్మల పెంచలయ్య, కార్యకర్తలు, పాల్గొన్నారు.






# సైన్స్ తరగతుల్లో ప్రవేశాలకు ఆహ్వానం

(షణ్ముఖ వెలుగు, కొండపి, జూన్ 28)

గ్రామీణ ప్రాంతాలతో పాటు పెద వర్గాల పిల్లలకు మెరుగైన విద్యావకాశాలు కల్పించేందుకు ఈ విద్యా సంవత్సరం నుంచి సింగరాయకొండ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సైన్స్ తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని గురుకులం ప్రిన్సిపాల్ కోరారు. ఆయన శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆదేశాల మేరకు 2024 విద్యా సంవత్సరం నుంచి గురుకుల పాఠశాలలో సైన్స్ తరగతుల ప్రవేశాలకు అవకాశం లభించిందన్నారు. గురుకుల పాఠశాలలో సి ఇ సి లో 80 సీట్లతోపాటు ఈ ఏడాది నుంచి ఎంపీసీలో 40, బైపిసిలో 40 సీట్లకు విద్యార్థుల ప్రవేశాలకు అవకాశం లభించిందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. ప్రవేశాలకు జులై 1వ తేదీ సాయింత్రం 5 గంటల వరకు అవకాశం ఉందని మంత్రి ప్రత్యేకంగా కల్పించిన అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రవేశానికి అర్హత పొందిన లిస్ట్ జులై 5న ప్రకటించడం అదే రోజు స్పాట్ అడ్మిషన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను పరిశీలించిన కలెక్టర్





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 28)

ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలించారు. శుక్రవారం ఉదయం నగరంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో గల ఈవీయంల గోడౌన్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఇటీవల సార్వత్రిక ఎన్నికలకు ఉపయోగించిన వివి ప్యాట్ మిషన్‌లలో మిగిలి ఉన్న పేపర్ రోల్స్‌ను తొలగించి, అనంతరం వివి ప్యాట్లను యధావిధిగా భద్రపరిచే ప్రక్రియను రెవిన్యూ అధికారులు చేపట్టారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ పద్మాదేవి, ఆర్డిఓ మలోల, రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుంచి రసూల్, వైసిపి నుంచి విజయ్ కుమార్ రెడ్డి, బిజెపి నుంచి శ్రీనివాస్, కాంగ్రెస్ నుంచి బాల సుధాకర్, ఆప్ నుంచి ధరణి కుమార్, ఎం శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకులు సాధించిన విజేత విద్యార్థులకు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జూన్ 28)

కనిగిరి మానవతా శాఖ ఆధ్వర్యంలో అత్యధిక స్టేట్ ర్యాంక్‌లు సాధించిన విజేత కళాశాల విద్యార్థులకు అభినందనలు తెలిపారు. పట్టణంలో మునుపెన్నడు లేని విధంగా ఒకే కాలేజీ నుంచి అత్యధిక స్టేట్ ర్యాంక్‌లు రావడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో మానవతా సంస్థ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాసులు మాట్లాడుతూ కనిగిరిలో ఇంటర్మీడియట్ విద్యారంగంలో అత్యధిక ర్యాంక్‌లు సాధించి కనిగిరికి మంచి గుర్తింపు సాధించారని తెలిపారు. బైపీసీ విభాగంలో సయ్యద్ అస్మిన్ 435/440 మార్కులు సాధించి స్టేట్ 2వ ర్యాంక్, షేక్ నాజ్మా 435/440 మార్కులతో స్టేట్ 2వ ర్యాంక్, రవీంద్ర 432/440 స్టేట్ 5వ ర్యాంక్ సాధించారని, అలాగే ఎంపీసీ విభాగంలో గడా కీర్తన 465/470 మార్కు లతో స్టేట్ 3వ ర్యాంక్, రోహిత 460/470, వైష్ణవి 460/470లతో స్టేట్ 8వ ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులను అభినందించారు. మానవతా సంస్థ వైస్ చైర్మన్, మంటిస్సోరి స్కూల్ కరెస్పాండంట్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ అంకిత భావంతో పనిచేసే యాజమాన్యం, అధ్యాపకవర్గంతోనే ఇలాంటి విజయాలు సాధించగలమని తెలిపారు. మానవతా డైరెక్టర్ పసుపులేటి వాణి మాట్లాడుతూ అధ్యాపకులే యాజమాన్యంగా ఉండటం వలన ఇలాంటి విజయాలు సొంతమవుతున్నాయని తెలిపారు. అంతే గాక కనిగిరి లాంటి చిన్న పట్టణంలో అతి తక్కువ ఫీజులతో ఇలాంటి నాణ్యమైన విద్యను అందిస్తున్న విజేత యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా స్టేట్ ర్యాంకు సాధించిన విద్యార్థులకు తన సొంతంగా రూ.5వేలు, మానవతా సంస్థ తరుపున రూ.5 వేలు కలిపి మొత్తం రూ.10 వేల రూపాయలు విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మానవతా కోశాధికారి వాగిచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొదటి నుంచి తనకు కళాశాల యాజమాన్యం తెలుసని, కష్టపడే మనస్తత్వం వున్నవారని, సేవా గుణం ఎక్కువగా కలిగినవారని, ఎంతో మంది పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నారని అందుకే వారికి ఇలాంటి విజయాలు సొంతం చేసుకుంటున్నారని తెలిపారు. తన వంతుగా ఈ కళాశాలలోని ఒక నిరుపేద విద్యార్థికి రెండు సంవత్సరాల ఫీజును తాను అందిస్తానని తెలిపారు. ర్యాంక్‌లు సాధించిన విద్యార్థులు అందరికి విలువైయినా డిక్షనరీస్, పెన్నులు అందించి అభినందనలు తెలిపారు. కళాశాల కరెస్పాండంట్ పసుపులేటి అరుణధర్ మాట్లాడుతూ తాము కళాశాల స్థాపించిన నాటి నుండి మంచి ర్యాంక్‌లు సాధిస్తున్నామని తెలిపారు. అనేక వందల మంది విద్యార్థులు ఎంసెట్ ఇంజనీరింగ్‌లో మంచి ర్యాంక్‌లు సాధించి మంచి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రీ సీట్స్ సాధించారని తెలిపారు. ఈ సంవత్సరం ఖచ్చితంగా ఐఐటీ, నీట్‌లలో మంచి ర్యాంక్‌లు సాధిస్తామని తెలిపారు. తమ విద్యార్థులకు మంచి ప్రోత్సాహకాలు అందించిన మానవతాశాఖకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా మెంబెర్స్ తాళ్ళూరి వెంకటేశ్వర్లు, బొగ్గారపు శ్రీనివాసులు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరాములు, డైరెక్టర్ మాధవ, మస్తానువాలి లెక్చరర్స్ నారాయణ, సంజీవయ్య, గురుస్వామి పాల్గొన్నారు.

# అయినా బత్తిన ఘనశ్యామ్‌ను కలిసిన ఆకుపాటి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 28)

ప్రకాశం జిల్లా టీడీపీ నాయకులు, ఒంగోలు మాజీ ఏఎంసీ చైర్మెన్ అయినాబత్తిన ఘన శ్యామ్‌ను పామూరు పట్టణ రెండో ప్రాదేశిక ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, నీరుకట్టు నాయబ్ రసూల్, గాడి మాధవ, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసారు.

# దర్శి ప్రజలు వైద్య శిబిరం వినియోగించుకోండి

## కడియాలా లలిత్ సాగర్





(షణ్ముఖ వెలుగు, దర్శి, జూన్ 28)

దర్శి పట్టణంలో ఈ నెల 30వ తేదీ ఆదివారం దర్శి ప్రభుత్వ హైస్కూల్లో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ కడియాలా లలిత్ సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హై స్కూల్లో స్థలం పరిశీలించారు. కడియాల లలిత్ సాగర్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం నందు ఉచితంగా ఓపి, కన్సల్టేషన్, ఎక్సరే, ఇసిజి, షుగర్, బిపి పరీక్షలు పూర్తిగా ఉచితమని అవసరమైన మందులు ఉచితముగా ఇవ్వబడుతుందన్నారు. ఆరోగ్యశ్రీ, ఇన్సూరెన్స్, ఈహెచ్ ఎస్ ద్వారా ఆపరేషన్లు ఉచితంగా చేయబడుతుందని తెలిపారు. దర్శి నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోగలరని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో లలిత్ సాగర్ వెంట దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గ ఐ టిడిపి కన్వీనర్ యస్‌వి రామయ్య, టిడిపి నాయకులు దారం సుబ్బారావు, కర్నా శ్రీను, గుర్రం బాలకృష్ణ, సానే సుబ్బయ్య, కల్లూరి సుబ్బు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల స్వైరవిహారం పట్టించుకోని కార్పొరేషన్ సిబ్బంది

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 28)

ఒంగోలు నగరపాలక సంస్థ పరిధిలోని నిర్మల్ నగర్ 2వ అడ్డ రోడ్డు లో లెక్కకు మించి వీధి కుక్కలు స్వైరవిహారం చేస్తూ, ఇళ్లలోకి జొరబడి చిరాకు కలిగిస్తున్నాయి. విచిత్రమైన విషయం ఏమిటంటే 34,35 వార్డుల సచివాలయం అక్కడే అదే రోడ్డులో ఉన్నాయి. అందులో పని చేసే సిబ్బంది వాటిని చూస్తూ కూడా తమకేమీ సంబంధం లేనట్లుగా వ్యవహరించడం గమనార్హం. గతంలో ఎన్నో సార్లు కార్పొరేషన్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా చర్యలు సూన్యం. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నిర్మల్ నగర్ ప్రజలు కోరుతున్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com